అంబేడ్కర్.. అందరికీ ఆదర్శం

రాజమహేంద్రవరం-నవభూమి :భారతరత్న డాక్టర్ అంబేద్కర్ నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు ఆదర్శం, స్ఫూర్తి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ పురందేశ్వరి, జేసీ చిన్నరాముడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఇతర ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేసీ కేక్ కట్ చేశారు. దాతల సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగకర్తే కాదు, మంచి దార్శనికుడు అని కొనియాడారు. ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే రాజ్యాంగంలో ఆయన పొందుపరచిన అధికరణలే అని అన్నారు. ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరూ పాటించి ఉన్నతస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. యువత రాజ్యాంగ స్ఫూర్తిని పాటించేవిధంగా అడుగులు వేయాలని అన్నారు. జేసీ చిన్నరాముడు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి అని, ఎన్ని కష్టాలు వచ్చినా చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతచదువులు చదవాలని అన్నారు. ఎమ్మెల్సీ సోము మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని

అన్నారు. ముందుగా రాజమహేంద్రవరం వై.జంక్షన్ నుంచి గోకవరం బస్టాండు అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు.

పలువురు టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి :తెలుగుదేశం పార్టీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసమని కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి తాను ఎప్పుడూ తోడుగా ఉంటానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నారగాని రాజారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. టిడిపి సీనియర్ నాయకులు మోదుగుముడి రాంబాబు. మోదుగుముడి వెంకటరాజు పండు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇటీవల మృతి చెందిన నారగాని రాజారావు కుటుంబ సభ్యులైన నారగాని వేణుగోపాల స్వామి. వెంకన్నబాబు లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారిని పరామర్శించి సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.వారి వెంట మండల పార్టీవారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.వారి వెంట మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు. పార్టీ నాయకులు తూంపాటి ఆంజనేయులు. పుసులూరి యుగంధర్. ఎర్రంశెట్టి నాగరాజు. పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

టిడిపి మహిళా నేత మోదుమూడి సామ్రాజ్యంకు నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి :తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు స్వర్గీయ చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోదుగుమూడి ఆంజనేయులు సతీమణి మోదుగుమూడి సామ్రాజ్యం ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మోదుగమూడి సామ్రాజ్యం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సామ్రాజ్యం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు వారి కుమారులు తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుమూడి శ్రీనివాసరావు. మోదుగుమూడి వెంకటరాజు పండు ,కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట గ్రామ టిడిపి అధ్యక్షులు వేమన రాము రాము గౌడ్ టిడిపి సీనియర్ నేత మోదుమూడి రాంబాబు పలువురు ఉన్నారు.

మాడుగుల ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఉపేంద్ర

మాడుగుల ఏప్రిల్ 15 నవభూమి :మాడుగుల : మాడుగుల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ గా ఎల్.ఉపేంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు.పార్వతీపురం , గోపాలపట్నం ప్రాంతాల్లో పని చేసి మాడుగులకు సిఐగా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో నేరాలు జరగకుండా చూసుకుంటానని అన్నారు. నాటు సారా నిర్మూలనకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే నాటు సారా అమ్మినా , తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి వంటివి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా మత్తు పదార్థాలు అరికట్టేందుకు అవసరమైతే బైండోవర్లు చేస్తామని , అధిగమిస్తే భారీ జరిమానా విధించడం తో పాటు మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వైసిపి సర్పంచుల సత్కారం

ఉప్పలగుప్తం (నవభూమి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గౌరవనీయులైన చిల్లా జగ్గిరెడ్డిశుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉప్పలగుప్తం సర్పంచ్ మరియు సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు కడిమి చిన్న వరాజు, మునిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి రామచంద్ర రావు, అమలాపురం మున్సిపాలిటీ 29వ కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోలిమాటి రామకృష్ణ, మధుర రమేష్, మట్ట రాము, మధుర ప్రసాద్ శుభాకాంక్షలు తెలియపరిచారు.

జాబ్ మేళాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

అనంతపురం, ఏప్రిల్ 15 నవభూమి :జిల్లాలో జాబ్ మేళాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 4వ జిల్లా నైపుణ్య కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఏప్రిల్, మే, జూన్ కి సంబంధించి మూడు నెలల్లో 8 జాబ్ మేళాలను నిర్వహించాల్సి ఉందని, సోషల్, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, స్కిల్ డెవలప్మెంట్, డిఆర్డిఏ, ఇతర అన్ని శాఖల అధికారులు జాబ్ మేళాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన కార్యచరణను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం దగ్గరికి వస్తోందని, ఆయా శాఖలకి సంబంధించిన బడ్జెట్ వస్తోందని, పనులు జరుగుతున్నాయని, వాటిని వేగంగా కొనసాగించాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు పరిశ్రమలను టైయప్ చేయాలని, ఉద్యోగ సౌకర్యాల కల్పనపై కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన కింద శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పీఎం విశ్వకర్మ వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన కింద జిల్లాలో 205 బ్యాచ్ లకు సంబంధించి 6,004 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరగగా, 111 మందికి శిక్షణ కొనసాగుతోందన్నారు. పీఎం విశ్వకర్మకు సంబంధించి జిల్లా నుంచి జాతీయ అవార్డు కోసం దరఖాస్తు చేయాలన్నారు. విశ్వకర్మ పథకంపై డిఎస్డిఓ, జిఎం డిఐసి పూర్తిగా దృష్టి పెట్టాలని, శిక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని, శిక్షణ

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

కేంద్రాలు పూర్తి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకోవాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయనుండగా, ఇందుకు సంబంధించిన పనులను వేగంగా చేపట్టాలన్నారు.అనంతరం 2025 - 26 సంవత్సరంలో మొదటి క్వార్టర్ జాబ్ మేళా క్యాలెండర్ కి సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతపురం అర్బన్ కి సంబంధించి ఏప్రిల్ 25వ తేదీన, రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి మే 2వ తేదీన, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించి మే 16వ తేదీన, రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి మే 23వ తేదీన, గుంతకల్లు నియోజకవర్గం సంబంధించి మే 30వ తేదీన, తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి జూన్ 6వ తేదీన, సింగనమల నియోజకవర్గానికి సంబంధించి జూన్ 13వ తేదీన, ఉరవకొండ నియోజకవర్గంకు సంబంధించి జూన్ 27వ తేదీన జాబ్ మేళాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ ప్లేస్మెంట్ సిఈఏ శ్రీనివాసులు, ఎస్కేయు అధికారి డా.సిహెచ్.కృష్ణ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కళ్యాణి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ రమాదేవి, ప్రభుత్వ ఐటిఐ బాయ్స్ ప్రిన్సిపల్ రామమూర్తి, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులు టైం..
మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

◆ మున్సిపల్ అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం◆ సెంట్రల్ పార్కుతో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలు వేయండి

◆ ఆర్.అండ్.బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

అనంత పురం ఏప్రిల్ 15 నవభూమి :సరిగ్గా నెల రోజుల్లోపు మున్సిపల్ స్థలాలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని..ఎక్కడికక్కడ కంచెలు ఏర్పాటు చేయాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆయన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామితోపాటు ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా నగరంలోని సమస్యల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ఇందులో మున్సిపల్ స్థలాలు ఆక్రమణపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులు కచ్చితంగా వీటిపై స్పందిస్తామని చెప్పగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారించి కచ్చితంగా నెలరోజుల లోపల వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ పార్క్ తో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలువేయాలని ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఒక్క ఫిర్యాదు కూడా ఇందుకు సంబంధించి రాకూడదన్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం ఎక్కువగా వేస్తున్నారని ఇలాంటి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరించే వాహనాలు కొన్ని కాలనీలకు వెళ్లడం లేదని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అన్ని కాలనీలకు వాహనాలు వెళ్లేలా చూడాలన్నారు. అక్రమ కట్టడాల విషయంపై ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని..

టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎక్కడెక్కడ అక్రమ కట్టడాలు ఉన్నాయన్నది వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు గుర్తించిన వెంటనే వాటి పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఉండాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఎస్ ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్, నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారులు శిరీష, మంజులమ్మ, ఎమ్ హెచ్ వో విష్ణుమూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

అనంతపురం, ఏప్రిల్ 15 నవభూమి :జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ మీటింగ్ ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 35,286 మందికి సాక్షరత తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు 200 గంటల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందని, అంగన్ వాడి కేంద్రాలు మరియు కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించడం చేయాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఐ%డ%పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకం

కర్నూలు-నవభూమి :శ్రీరాముని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత అన్నారు. సోమవారం నగరంలోని మామి దాలపాడు సమీపంలోగల శ్రీ గోదారంగనాథస్వామి దేవస్థానం (గోదాగోకుల క్షేత్రం)లో ఐదు రోజులపాటు కొనసాగే శ్రీరామాయణ మహాయజ్ఞం, రామాయణ పారాయణం కార్యక్రమాలను వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి టీజీ భరత మహాయజ్ఞ కార్యక్రమాన్ని పలువురు జీయర్ స్వాముల ఆధ్వర్యంలో ప్రారంభించారు.శ్రీమద్రామాయణం ధార్మిక జీవన మార్గదర్శిని, త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీయుగయుగాలుగా, తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంత మైన జీవన మార్గాన్ని ప్రబోధించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయ ణమని త్రిదండి అష్టాక్షరీ

సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రామాణయంలోని వివిధ అంశాలపై పలువురు పండితులు ప్రసంగించారు. గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త, మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షుడు తటి. రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు వ్యానులను అందించిన దీపక్ నెక్సజన్ సంస్థ

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి :బొమ్ములూరు లోని దీపక్ నెక్సజన్ కార్యాలయం నందు ప్రముఖ పారిశ్రామికవేత్త,దీపక్ నెక్సజన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం ఆర్థిక సహాయంతో జే అండ్ జె కరుణోదయ మానసిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాలకు దాతృత్వంతో ఉచితంగా టాటా మ్యాజిక్ వ్యాను ను అందిస్తూ ఆ వాహనమును ఆయన ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ "సుబ్రహ్మణ్యం మంచితనానికి మారుపేరని ఆయన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక పేదలకు సహాయం చేస్తూ దాదాపు 12 సంస్థలకు ప్రతి నెల ఆర్థిక సహాయం చేస్తూ ఈరోజు ఏలూరు పట్టణం మరియు పలు గ్రామాలు నివసించే మానసిక విభిన్న ప్రతిభావంతుల చిన్నారులకు స్కూలుకు రావడానికి ఇబ్బంది పడకూడదని విద్యార్థుల కొరకు వ్యాన్ ఇవ్వడం జరిగినది. ఏలూరు పరిసరాల గ్రామాలు ప్రజలు ఈ వాహనము ను విభిన్న ప్రతిభావంతుల సద్వినియోగం చేసుకుంటారని తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరుణో దయ మానసిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాల చైర్మన్ డొమినిక్ . మానవతాస్వచ్ఛంద సేవా సంస్థ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు, ఎం అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

సోమవారపు పాడులో ఉచిత హెచ్ఐవి, పలు పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి :యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ఆరోగ్య సూత్రాలు కలిగి ఉండాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి, డాక్టర్.నాగేశ్వరరావు (జిల్లా లిప్రసీ, ఎయిడ్స్ , క్షయ అధికారి) ఆదేశాల మేరకు, దెందులూరు మండలం, సోమవరప్పాడు గ్రామం, వీరభద్రపురం కమ్యూనిటీ హాల్ నందు, గర్భిణీ స్త్రీలకు, యువతి ,యువకులకు ఉచితంగా హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో చైల్డ్ ఫండ్ ఇండియా డిఆర్పి జి. రాజ శేఖర్ , జోనల్ సూపర్వైజర్ దుర్గా భవాని , జ్యోతి పాల్గొనడం జరిగింది. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ, హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మొబైల్ ఐ సి టి సి ద్వారా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో మొబైల్ కౌన్సిలర్ సురేష్ లాబ్ టెక్నీషన్ హనుమంత్. సుమారు 40 కి పైగా హెచ్ ఐ వి పరీక్షలు చేసి రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని డాక్టర్ల బృందం తెలిపారు.

ఏలూరులో వీధి కుక్కల నుండి ప్రజలను రక్షించండి

కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ రాజనాల రామ్మోహన్

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి :ఏలూరు ప్రజలను వీధి కుక్కల నుండి కాపాడండి మహాప్రభు అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు ఏలూరు మున్సిపల్ కమిషనర్ ను కోరారు. మంగళవారం ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివకుమార్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఏలూరు నగరంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు .ఈ వీధి కుక్కల వలన విద్యార్థులు మహిళలు వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికే చాలామందిని వీధి కుక్కలు కరావటం జరిగింది అందువలన ఈ విషయంలో చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు దీనికి సమాధానంగా కమిషనర్ గారు ఇప్పటికే చాలా కుక్కలను పట్టుకున్నారని మిగతా వాటిని త్వరలోనే పట్టుకుని ఇబ్బందులేకుండా చేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ సుబ్రహ్మణ్య శర్మ కే ఎస్ ఎన్ మూర్తి సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజీ వద్ద పర్యవేక్షణ లోపం

రాజమహేంద్రవరం-నవభూమి : బ్యారేజీ వద్ద అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో నిషేధిత స్థలాల్లో స్నానాలకు వెళ్లి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతీ ఏటా విషాద ఘటనలు జరుగుతున్నా ఎవ రూ పట్టించుకోవడంలేదు. వేసవి కావడంతో సరదా కోసం అనేక మంది బ్యారేజీ దిగువ ప్రాంతంలోనూ, లాకుల వద్ద స్నానాలు చేస్తు న్నారు. ఏకంగా మోటారు సైకిళ్ల వంటి వాహనాలను కూడా తీసుకెళ్లి ఫీట్లు చేస్తున్నా రు. యువతతోపాటు మహిళలు, పెద్దలు, చిన్నపిల్లలు కూడా ఇక్కడ స్నానాలకు ఎగ బడడం గమనార్హం. నిజానికి ఇవన్నీ నిషేధి త ప్రాంతాలు. ఇక్కడెవరూ స్నానం కూడా చేయకూడదు. కానీ అధికారులు పట్టించుకో కపోవడం వల్ల ఎండాకాలంలో ఇక్కడ జనం జలకాలాటలు ఎక్కువ అవుతున్నాయి. ధవళే శ్వరం నుంచి విజ్జేశ్వరం వరకూ గోదావరి కాటన్ బ్యారేజీకి 175 గేట్లు ఉన్నాయి. వీటి దిగువ కొంత నీరు ఉంటుంది. ఊట నీరు కూడా ప్రవహిస్తూ ఉంటుంది. గేట్ల వద్ద అఖండ గోదావరి వైపు ఎక్కువ నీరు ఉం టుంది. ఇది ప్రమాదకరమైన ప్రాంతం. అక్క డ కొందరు దూకి సాహసాలు చేస్తుంటారు. ఇక్కడ ఎక్కడ ఊబి ఉందో, ఎక్కడ గొయ్య ఉందో తెలియదు. దీంతో నూరేళ్లు బతకవల సిన పిల్లలు వాటిలో పడి అకాల మృత్యువు కు గురవుతున్నారు. వారి కన్నవారికి శోకం మిగులుతోంది. ఇప్పటికైనా అధికారులు పర్య వేక్షణ పెంచే చర్యలు తీసుకోవాలి.

రామారావు గూడెం (మలకచర్ల)లో అంబేద్కర్ విగ్రహం ప్రారంభం

దెందులూరు ఏప్రిల్ 15 నవభూమి : అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరివాడని రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. ముప్పవరం గ్రామ సర్పంచ్ డాక్టర్ మోడెం సంతోష్ కుమార్ అన్నారు. దెందులూరు మండలం రామారగూడెం పంచాయతీ పరిధిలోని మలక చర్ల సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ మోడెం సంతోష్ కుమార్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామారావుగూడెం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మలచర్ల రామడుగుడు పంచాయతీ అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు

యువతను క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించం

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల - నవభూమి : యువతను క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని హోటల్‌లు,లాడ్జ్‌లు,రిసార్ట్స్,దాబాలు,రెస్టారెంట్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులను విచారించారు. బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు తెలిపి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటల్‌లు, లాడ్జిలు,రిసార్ట్స్,దాబాలు, రెస్టారెంట్‌లను రాత్రి పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగే అవకాశం ఉందన్నారు. అటువంటి వారు ప్రధానంగా లాడ్జిలు, హోటల్లు,రిసార్ట్స్,రెస్టారెంట్లు,దాబాలను అడ్డాలుగా చేసుకొని వారి కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించినా,ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్నయడల నిర్వాహకులు సంబంధిత పోలీసులకు వివరాలు తెలపాలన్నారు. హోటల్లు,లాడ్జిలు,రిసార్ట్స్‌లలో బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసి వారి వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు (లేదా) డయల్ 100/112 నెంబర్‌లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

మనమిత్ర వాట్సాప్ నెంబర్ నమోదు చేసుకోండి :ఎంపిడిఓ

మాడుగుల ఏప్రిల్ 15 నవభూమి : మాడుగుల : మండలం లోని ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ లో చేరి మీకు కావాల్సిన సేవలను నేరుగా పొందాలని ఎంపిడిఓ కె.అప్పారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర వాట్సాప్ నెంబర్ 9552300009 నమోదు చేసుకోవాలని అన్నారు. దీని ద్వారా మనకు కావాల్సిన ప్రభుత్వ సేవలను నేరుగా పొందవచ్చని చెప్పారు. దీనిపై మండలంలోని ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గుడివాడ ప్రజలకు ఉపాధి కల్పనపై

ఎమ్మెల్యే రాము ఫోకస్: టిడిపిఅధ్యక్షుడు దింట్యాల

- ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు...గుడివాడ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం:తన్వి ఫుడ్స్ ప్రతినిధులు
- తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో... మహిళలకు జాబ్ మేళా

గుడివాడ ఏప్రిల్ 15: గుడివాడ నియోజకవర్గ పరిధిలోని యువత, నిరుద్యోగులు, మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. గుడివాడ పట్టణం కైకాల కళామందిర్ ప్రాంగణంలో తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ ఉద్యోగ అవకాశాల కల్పన కార్యక్రమంలో గుడివాడ 36 వార్డుల పరిధిలోని మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తన్వి ఫుడ్స్ సంస్థ జనరల్ మేనేజర్ గంగాచారి మాట్లాడుతూ... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి మేరకు గుడివాడలో 100 మంది వరకు మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించి నట్లు వెల్లడిం చారు. అనం తరం పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ....మహిళలకు ఉపాధి కల్పించాలనే మంచి సదుద్దేశంతో గుడివాడలో జాబ్ మేళా నిర్వహించిన తన్వి సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ"డమే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా వందలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందినట్లు ఆయన తెలిపారు. ఒకవైపు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూనే... మరోవైపు ప్రజల శ్రేయస్సుకు ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషి ఎనలేదని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు. వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం.. పలువురు మహిళలకు తన్వి సంస్థలు ఉద్యోగాలు ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తన్వి ఫుడ్స్ లిమిటెడ్ ప్రొడక్షన్ హెడ్ ఎం బాలాజీ ,ఫెసిలిటీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, గుడి వాడ టిడిపి నాయ కులు చేకూరు జగన్మోహన్రావు, పం డ్రజు సాంబశివ రావు సయ్యద్ జబీన్,విశ్వనాథ్,కోడూరి ప్రభు,దేవాది నాగేశ్వరరావు,బూరాడ మధు, గుడివాడ 36 వార్డుల పరిధిలోని పలువురు టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు

అధికారులు పురోగతి సాధించాలి

బాపట్ల-నవభూమి : గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పేదలకు మంజూరు చేస్తున్న పక్కా గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాల సాధనలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. పక్కా గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గృహాల నిర్మాణాలలో చీరాల డివిజన్ పురోగతి లేకపోవడంపై సంబంధిత డిఈని ప్రశ్నించారు. గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని తాజాగా నిర్వహించిన సర్వేలో 13 వేల మంది ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన చెప్పారు. అర్హుల్కైన వారందరికీ గృహాలు మంజూరయ్యేలా కుల,ఆదాయ,నివాస,పొజిషన్ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. 15,321 మంది ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులను ఎంపిక చేయగా 3,576 మందికి గృహాలను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ ఎందుకు నిర్మించుకోవడంలేదని అధికారులను నిలదీశారు. మార్టూరు మండలంలో 532 పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా,ఇప్పటి వరకు 31 గృహాలు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. పురోగతి 5.39 శాతంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాపట్ల మండలంలో 1,121 గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా,52 పూర్తి చేయడం ఏమిటన్నారు. సాధించిన లక్ష్యం 4.40 శాతం ఉండడం ఏమిటన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు. పిఎంఏవై గ్రామీణ్‌లో చీరాల డిఈ పనితీరు సరిగా లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో చెరుకుపల్లి, కారంచేడు, చుండూరు, ఇంకొల్లు,పర్చూరు,వేటపాలెం మండలాలలో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గడిచిన 40 రోజులుగా ఆ మండలాలలో ఒక్క మరుగుదొడ్డి నిర్మించలేకపోవటం ఏమిటని నిలదీశారు. ఇంజినీరింగ్ అధికారులు పద్ధతి మార్చుకొని పనిచేయాలని హెచ్చరించారు. పునాది దశ,లెంటల్,స్లాబ్,నిర్మాణం పూర్తి దశలో ఉంటే ప్రతి వారం రోజులకు పురోగతి కనిపించాలన్నారు. అలా లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. అద్దంకి,చీరాల,చినగంజాం మండలాలలో గృహ నిర్మాణ పనులు జరగకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో గృహ నిర్మాణాలు,ధ్రువీకరణ పత్రాల జారీ,బిల్లుల చెల్లింపులు, తదితరమైన వాటిపై ప్రతి వారం లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ మేరకు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు,డిఈలు,ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఎలా ఉంటుందో

ఈ 10 నెలల్లోనే చూపించాం

- విమర్శలు మాని...ఆత్మ విమర్శ చేసుకోండి
- నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ
- వైసీపీ నాయకులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

అనంతపురం ఏప్రిల్ 15 నవభూమి: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంటుందో ఈ పది నెలల్లోనే చూపించామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని పలు కాలనీల్లో మంగళవారం సాయంత్రం ఆయన రోడ్డు నిర్మాణాలు, తాగునీటి పైప్ లైన్ లకు భూమి పూజ చేశారు. ముందుగా గంగానగర్ లో మూడు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన తాగునీటి పైపులైనుకు భూమి పూజ చేశారు. అనంతరం శారద నగర్ లో 56 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే విజయనగర్ కాలనీలో 28.50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. భూమి పూజలకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని వీటన్నింటిని దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారు. నగరంలో ఎక్కడా డ్రైనేజీ, రోడ్డు సమస్య లేకుండా చేసేందుకు ఇప్పటికే చాలా పనులు చేశామన్నారు. ఇంకా పెండింగ్ లో ఉన్న వాటిని రానున్న రోజుల్లో చేయనున్నట్లు వివరించారు. ఇందుకోసం బడ్జెట్ కూడా ప్రత్యేకంగా కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరామన్నారు. పది నెలల్లోని ఇంత అభివృద్ధి చేస్తుంటే ఇంకా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. వారు విమర్శలు మాని ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడు, కార్పొరేటర్లు హరిత, సర్పంచ్ ఉదయ్, జనబలం బాబా, బాలాంజనేయులు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి తొండపు నాటి రమేష్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, బోయపాటి బాలప్ప, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీటీవీ పర్యవేక్షణలో ఆత్మకూరు: సీఐ గంగాధర్

ఆత్మకూరు నవభూమి : ఆత్మకూర్ పట్టణం సీసీటీవీ ల పర్యవేక్షణలో నిరంతరం నిఘ ఉందని నేరాల అదుపుకు ఎంతో ఉపయోగకరంగా సీసీటీవీలు పని చేస్తున్నాయని ఆత్మకూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన అప్పటినుంచి పట్టణ%శీ% లో ప్రజలకు ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీఐ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తన కార్యాలయంలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ పట్టణ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి గంగాధర్ తమ కార్యాలయానికి ఉదయం 8 గంటలకే చేరుకొని కార్యాలయ నిర్వహణతో పాటు సీసీ కెమెరాల ద్వారా పట్టణ పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నారు .. నెల్లూరు పాలెం నుండి బట్టే పాడు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు, సత్రం సెంటర్ లలో ఏర్పాటు చేసి ఉన్న మొత్తం సీసీ కెమెరాలను తన సమయానుకూలంగా క్షుణ్ణంగా పరిశీలిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేస్తుంటారు. పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ , ఇతర సమస్యలను కూడా గమనిస్తున్నారు.. ఎక్కడ ఇటువంటి గొడవలు జరిగిన ట్రాఫిక్ సమస్య ఏర్పడిన తక్షణం తెలుసుకునేందుకు వీలుగా ఈ సీసీ కెమెరాలు ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఇతర గొడవలు ఏర్పడిన ప్రాంతంలో వెంటనే తమ సిబ్బందిని పంపించి అక్కడి సమస్యను వెంటనే సరి చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు. సీఐ పనితీరుకు పలువురు పట్టణ ప్రముఖులు ,అధికారులు అభినందనలు తెలుపుతున్నారు.

పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలి

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

టీడీపీ క్లస్టర్లు, ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఏప్రిల్ 15 నవభూమి : మీ ప్రాంతంలో ఉన్న నాయకులు, కార్యకర్తలందర్నీ కలుపుకుని ముందుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ క్లస్టర్లు, ముఖ్య నాయకులకు సూచించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో పార్టీ పరిశీలకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగింది. పార్టీ క్లస్టర్లు, ముఖ్యనాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు జరిగిన సభ్యత్వాలు, సభ్యత్వ కార్డుల పంపిణీ, డివిజన్లలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో అందర్నీ కలుపుకుపోవాలని, పార్టీలో అందరూ సమానం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అబ్జర్వర్ కొంకతి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లో పార్టీ పదవులు ఉంటాయని.. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు మనం ఇప్పటి నుంచి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతపురం నగరపాలక సంస్థ పీఠంతోపాటు, నాలుగు పంచాయతీలు కవసం చేసుకోవాలని నాయకులకు తెలిపారు. పార్టీలో గ్రూపులు పెట్టుకుని పార్టీ కార్యక్రమాల దూరంగా ఉండటం వంటి చేస్తే అధిష్టానం సహించదని స్పష్టం చేశారు. మరోవైపు పార్టీ పరిశీలకులు కొంకతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతం కంటే అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ఇంకా మన బలాన్ని పెంచుకునే విధంగా పని చేయాలన్నారు. కేఎస్ఎస్ లో ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. కేఎస్ఎస్ లో ఉంటేనే భవిష్యత్ లో ఎలాంటి పదవులైనా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు ముక్తియార్, సరిపుటి రమణ, ఏం లేదు నారాయణస్వామి యాదవ్, గోపాల్ గౌడ్, వన్నూరప్ప, సాకే లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేలా చురుగ్గా వ్యవహరించాలి

బాపట్ల - నవభూమి : బాల్య వివాహాలను అరికట్టేలా అంగన్వాడీ కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని సిడిపిఓ లక్ష్మీపార్వతి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో పాఠశాల విద్యా శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు,అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 60 నెలల లోపు బాల బాలికలను పాఠశాలకు ప్రవేశాలు ఇప్పించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులలో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలను ప్రైవేటు పాఠశాలల వైపు మరలకుండా చూడాలన్నారు. సదస్సులో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి,మండల విద్యాశాఖాధికారి నిరంజన్ పాల్గొన్నారు.

రుడాకు మాస్టర్ ప్లాన్!

రాజమహేంద్రవరం-నవభూమి :రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ(రుడా) పరిధిలోని అన్ని ప్రాంతాలను అనుసంధానం చేస్తూ మాస్టర్‌ప్లాన్ రూపొం దించనున్నామని రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి వెల్లడించారు. రాజమహేం ద్రవరంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడా రు. గతంలో రాజమహేంద్రవరం, పరిసర గ్రామాల పరిధిలో 162 చ.కిలోమీటర్ల మేర మాస్టర్‌ప్లాన్ అమలులో ఉంది. కానీ గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ ఉన్నప్పుడు 1094 చదరపు కిలోమీటర్ల మేర మాస్టర్ ప్లాన్ ముసాయిదాను తయారుచేశారు. కానీ అప్పట్లో దానిని ప్రభుత్వ ఆమోదం కోసం పంపలేదు. ఇవాళ దానిని మరింత మెరుగుప రచనున్నాం. దీనికోసం అభ్యంతరాలు తెలియ జేయవలసిందిగా ప్రజలను కోరుతున్నామని రమణచౌదరి చెప్పారు. అంతేకాక ప్రస్తుతం రుడా పరిధి బాగా పెరిగింది. తూర్పుగోదా వరి జిల్లాలోని అన్ని ప్రాంతాలతోపాటు, అం బేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏలూరు జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం కూడా కలిసింది. దీంతో మొత్తం 3,156 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించ వలసి ఉందన్నారు. ప్రస్తుతం 1094 చదరపు కిలోమీటర్లతో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ సిద్ధంగా ఉంది. దానికి మిగిలిన 2 వేల 61 చదరపు కిలోమీటర్లు కలిపి మాస్టర్‌ప్లాన్ కోసం ప్రయ త్నాలు మొదలు పెట్టాం. ఇదంతా పూర్తయితే మొత్తం ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని స్పష్టంచేశారు. రుడా పరిధిలో ఏరియా డెవప్ మెంట్ ప్లాన్‌ను అమలు చేయనున్నాం. దాని కోసం కసరత్తు చేస్తున్నాం. ఏదో ప్లాన్ వేసి వదిలేయడం కాకుండా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కనిపించేలా ఈ ప్లాన్ అమలు చేయనున్నాం.

21న రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలు ప్రారంభం

20 తేది లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించాలి

పెద్దకడబూరు ఏప్రిల్ 15 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని ఈనెల 21న రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జాన్,జోసఫ్,ఏలీయా.మనోహర్ మంగళవారం పత్రిక విలేకరులకు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వరుసగా దాతలు రూ.30వేలు,రూ.20వేలు,రూ.15 వేలు అందజేయనున్నట్లు తెలిపారు.ఆసక్తిగల వృషభ యజమానులు ఎంట్రీ ఫీజు రూ.1,000 చెల్లించి ఈనెల 20 తేది లోపు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

కొత్తపాలెం అభివృద్ధికి కృషి చేస్తా

గ్రామస్తులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, ఏప్రిల్ 15 (నవభూమి) :కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాలపర్తి బూసిరెడ్డి కొమరగిరి చెంచయ్య తో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామంలో సమస్యలను దశలవారిగా పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి కొత్తపాలెం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాను అన్నారు. గ్రామంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

సరైన ధ్రువపత్రాలు లేని 6 బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు సిబ్బంది

పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి , శ్రీనివాసులు

నవభూమి ఏప్రిల్ 15 (నవభూమి) :చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి, శ్రీనివాసులు పర్యవేక్షణలో మంగళవారం ఉదయం పోరుమామిళ్ళ పట్టణ పరిధిలోని ఉన్న సుందరయ్య కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా కాలనీలోని ప్రతి ఇంటిని తన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. స్థానికులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లు అవుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి , డ్రగ్స్ , వంటి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఇస్తే వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీల్లో 6 బైకులకు సరైన పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజా స్వేచ్ఛ జీవితానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అలాగే రికార్డ్స్ లేని వాహనాలను కొనవద్దని , సైబర్ క్రైమ్ , రోడ్డు యాక్సిడెంట్లు గురించి , అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోరమామిళ్ల ఎస్సై ,కొండా రెడ్డి , తోపాటు కాశినాయన ఎస్సై , హనుమంతు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికలను ఈద్గాలను అభివృద్ధి చేయాలి

ఆత్మకూరు నవభూమి :ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సుల్తాన్ షాహిద్ దర్గా స్మశాన వాటిక, ఈద్గా లను అభివృద్ధి చేయాలని ఆవాజ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు ఆవాజ్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సుల్తాన్ షాహిద్ దర్గా ఆవరణంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు యస్దాని ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల మనోభావాలను అర్థం చేసుకొని అన్ని ఈద్గాలను స్మశానాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ కమిటీ నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై

పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్

బాపట్ల- నవభూమి : బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని అన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనిం చాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. పాఠశాలలో పిల్లలు డ్రాప్ ఔట్స్ లను గమనించి, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పాఠశాలలో, కళాశాలలోనూ విద్యార్థులకు బాల్య వివాహాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరం అని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు, చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులని, వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకోబడతాయని తద్వారా ఇతరులకు ఈ విషయంపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. బాల్య వివాహాలపై పూజారులకు, ఇమామ్లకు, పాస్టర్ల కు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాల్య వివాహాల వలన మహిళలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటారని, వారు మానసిక స్థైర్యం కోల్పోతారని, వారికి కుటుంబ నిర్వహణపై అవగాహన ఉండదని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు గ్రామాల పరిధిలో గ్రామ కమిటీలు, మండల పరిధిలో మండల కమిటీలు, జిల్లా పరిధిలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. గ్రామ కమిటీల్లో సచివాలయ మహిళా పోలీస్ కన్వీనర్ గా వ్యవహరిస్తారని అన్నారు. గ్రామ కమిటీలో ఉన్న సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన యెడల దానికి పూర్తి బాధ్యత కమిటీ వహించాలని ఆయన అన్నారు. ఈ విషయమై మహిళా పోలీసులపై పూర్తి బాధ్యత ఉంటుందని ఆయన అన్నారు. బాల్య వివాహాలను అరికట్టుటకు కమిటీ సభ్యులు అందరూ కలిసి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి కమిటీ సభ్యులు పూజారులను, ఇమామ్లను, పాస్టర్లను, కళ్యాణ మండప యజమానులను, షామ్యాన షాపు యజమానులను, మండప అలంకరణలకు సంబంధించిన వారితో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని వివాహము జరిగే వధూవరుల యొక్క వయసు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని, వివాహమునకు సరిపడా వయసు కలిగి ఉన్న ఎడల మాత్రమే వివాహాలు చేయుటకు అనుమతించాలని వీటిపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.మున్సిపాలిటీలు, మండల పరిషత్ బడ్జెట్లో 15శాతం నిధులను అంగన్ వాడి సెంటర్లకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ నిధుల ద్వారా అంగన్ వాడి సెంటర్లకు కావాల్సిన మౌలిక సదుపాయాల కొరకు ఉపయోగిస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎడల పాఠశాలలో గల ఆట స్థలమును, మరుగుదొడ్లను వాడుకునే అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అంగన్వాడి లో ఐదు సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలను తప్పనిసరిగా ఒకటో తరగతి నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను సూచించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక వసతులు, ప్రభుత్వం అందించే పథకాల గురించి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు అంగన్ వాడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని వాతావరణం సరిపడే విధంగా, పాఠశాలల్లోనే చదువుకునే విధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఒక తరగతి నుండి మరొక తరగతికి ప్రమోట్ అయ్యే పిల్లలను తప్పనిసరిగా అదే పాఠశాలలో చదివే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి ప్రతి ఒక్కరికి అప్పార్ ఐడి కార్డులను అందజేయాలని ఆయన అధికారులు సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదివి పాసై ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారులను

గౌరవిస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలి

◆ **పెన్షన్ పంపిణీ విషయంలో ఎలాంటి అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

అనంతపురం, ఏప్రిల్ 15 : నవభూమి :ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారులను గౌరవిస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని, అలాగే పంపిణీ విషయంలో ఎలాంటి అవినీతికి, అక్రమాలకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొనే పెన్షన్ పంపిణీ సిబ్బందితో ఐవిఆర్ఎస్ సంబంధించి ఆవగాహన కార్యక్రమాన్ని పాల్గొని వారికి జిల్లా కలెక్టర్ వారికి దిశ, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ప్రతిక్షణాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నదని, దీనిని మరింతనాణ్యతతో, నిబద్ధతతో, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశంతో చేపట్టడం జరిగిందని, దీనిని మన జిల్లాలో ఎక్కడ అవినీతికి అక్రమాలకు పాల్పడకుండా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో రూరల్ 31, అర్బన్ 6 మండలాలలో 5671 మంది పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ పనిచేసున్నారని, వీరు ప్రతినెల 2,81,588 మంది పెన్షన్ దారులకు నెలకు 124.73 కోట్లు లబ్ధిదారులకు ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతున్నదని, దీనిని మరింత పారదర్శకంగా లబ్ధిదారులకు చేరే విధంగా ఇలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారులకు నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడటం జరుగుతుందని, వారి అభిప్రాయాలను సేకరించడం జరుగుతున్నదన్నారు.పెన్షన్ పంపిణీ చేసే సమయంలో పెన్షన్ లబ్ధిదారుల పట్ల పెన్షన్ పంపిణీ సిబ్బంది ఎక్కడ ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఉండాలని, వారి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని, పెన్షన్ పంపిణీ చేసే సమయంలో వారిని మర్యాదపూర్వకంగా, గౌరవంగా మాట్లాడి పెన్షన్ పంపిణీ చేయాలన్నారు.పెన్షన్ల పంపిణీలో అవినీతి పాల్పడిన, వారి ఇంటి వద్దకు వెళ్లకుండా వారిని పిలిపించుకొని పెన్షన్ పంపిణీ చేసిన, అమర్యాదగా వారితో ప్రవర్తించిన అటువంటి వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారునికి నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతున్నదని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిపిఎం సత్యనారాయణ, ఏపీ అజ్మతుల్లా, పెన్షన్ పంపిణీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న రిజర్వాయర్ పనులు

పలాస-నవభూమి :ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు జోరుగా సాగుతున్నాయి. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా 2008లో రూ.127కోట్ల వ్యయంతో ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పలాస మండలం రేగులపాడు గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అప్పట్లో నిర్వాసితులు, భూములు కోల్పోయిన వారికి ఎటువంటి ప్యాకేజీ ప్రకటించలేదు. దీంతో శంకుస్థాపన వరకే ప్రాజెక్టు పరిమితమైంది. తర్వాత ప్రభుత్వాలు మారినా.. ఏళ్ల తరబడి 'ఆఫ్‌షోర్' పనులకు మోక్షం కలగలేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం.. ఆఫ్‌షోర్ నిర్మాణంపై దృష్టి సారించింది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే శిరీష ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రెండు బడ్జెట్‌ల్లో రూ.30కోట్లు, రూ.90కోట్లు ప్రకటించి పనులు చేయాలని జలవనరులశాఖకు ఆదేశించింది. 20 రోజులుగా పాత బకాయలు తీర్చడంతోపాటు కొత్తగా నిధులు వెచ్చించడంతో పనులు ఊపందుకున్నాయి. రెండు కిలోమీటర్ల పొడవునా గట్టు, సరప్లస్‌వీయర్(పరుపు), స్లూయస్, ప్రధాన కాలువ పనులు చేపట్టాల్సి ఉంది. ఇందులో ఇప్పటికే గట్టు పనులు జరుగుతున్నాయి. మట్టి తవ్వకాలపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వంశధార ఎస్ఈ పీవీ తిరుపతిరావు, పలాస, పాతపట్నం ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావుతో కలిసి శనివారం రేగులపాడులో పర్యటించారు. రైతులు, నిర్వాసితులు, అధికారులతో సమీక్షించారు. నష్టపరిహారం చెల్లించకుండా మట్టిని తవ్వుతుండడంతో ప్రజల్లో నెలకొన్న అశాంతిని తొలగించేలా కలెక్టర్ తగు ఆదేశాలు జారీచేశారు. 2019 పునరావాస ప్యాకేజీతోపాటు నష్టపరిహారం 20 రోజుల్లో చెల్లించేలా ఒప్పందం కుదిర్చారు. కేవలం 70 రోజుల వ్యవధిలో ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు జరగాలని కాంట్రాక్టర్లకు మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు గట్టు ఎత్తుచేసే ప్రక్రియ శరవేగంతో జరుగుతోంది. మొత్తం రెండు కిలోమీటర్ల పొడవునా మీటరు ఎత్తులో మట్టిని వేసి చదును చేశారు. రిజర్వాయర్ కింది లెవెల్ నుంచి ఐదు మీటర్ల ఎత్తు వరకూ గట్టు నిర్మించారు. మట్టి పనులు శరవేగంతో జరుగుతున్న నేపథ్యంలో నీటిని ఒడిసి పట్టేందుకు అవకాశం ఉంది. సరప్లస్‌వీయర్ ప్రాంతంలో సిమెంట్ పనులను రిజర్వాయర్ చివరిదశలో చేపట్టనున్నారు. అలాగే కాలువలు, పలాస-పర్లాకిమిడి ప్రధాన రహదారి పనులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే భూసేకరణ చేసినా నష్టపరిహారం వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో ఆ పనుల్లో పురోగతి లేదు.

దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఆ పనులు ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే అవకాశం ఉంది.

ఖరీఫ్ పంటలపై యాక్షన్ ప్లాన్

ఆత్మకూరు నవభూమి : మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటలపై ఒక ప్రణాళిక యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం అధికారుల ఆధ్వర్యంలో సమావేశం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు.ఏఎస్ పేట మండల సమాఖ్యలో కేఏపీ అంటే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ మీటింగులు. ఎంపీడీవో , ఏసీ రత్నమ్మ, మండల ఏపిఎం సతీష్ , అగ్రికల్చరల్ ఏవో రజిని , జిల్లా ఏపీ సీ ఎన్ఎఫ్ ట్రైనీ ఎం టి వెంక రెడ్డి , డిజిటల్ ఎం టి విజయ్ , ఆత్మకూరు ఎం టి ఏ వి లక్ష్మి పర్యవేక్షణలో ఏఎస్ పేట మండల ఇన్చార్జి పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని అందరూ వీ ఏ ఏ లు మండలంలోని అందరూ సీసీలు ,ఓబీలు ,ప్రకృతి వ్యవసాయ ఆత్మకూరు డివిజన్ సిబ్బంది ఎల్ వన్ పద్మా, డి ఎం ఎం టి ఈ శీను, తిరుపతి, ఐ సి ఆర్ పి లు కలసి మీటింగ్లో పాల్గొనడం జరిగింది .ప్రకృతి వ్యవసాయంలో ఈ మూడు డిపార్ట్మెంట్లు కలిసి పని చేయాలని ప్రతి ఎస్ హెచ్ జి లో నుంచి కుటుంబం వరకు ఈ ఖరీఫ్ యాక్షన్ జరుగుతుందని తెలిపారు. బెస్ట్ ఫార్మర్స్ బండి కిషోర్ ని ఏవో రజిని , ఏసి రత్నమ్మ ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది.

బాల్య వివాహాలను అరికట్టేలా చురుగ్గా వ్యవహరించాలి

బాపట్ల - నవభూమి : బాల్య వివాహాలను అరికట్టేలా అంగన్వాడీ కార్యకర్తలు చురుగ్గా వ్యవహరిం చాలని సిడిపిఓ లక్ష్మీ పార్వతి అన్నారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో పాఠశాల విద్యా శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు,అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 60 నెలల లోపు బాల బాలికలను పాఠశాలకు ప్రవేశాలు ఇప్పించేలా కృషి చేయాలన్నారు.ప్రభుత్వ బడులలో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలను ప్రైవేటు పాఠశాలల వైపు మరలకుండా చూడాలన్నారు.సదస్సులో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి,మండల విద్యాశాఖాధికారి నిరంజన్ పాల్గొన్నారు.

ఈస్టర్ పండగకు స్మశాన వాటికలలో పారిశుద్ధ్య పనులు

బాపట్ల - నవభూమి : బాపట్ల పట్టణంలోని 33వ వార్డులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు చంగళ్ళు రాయుడు తోటలో స్మశాన వాటికను ఈస్టర్ పండగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ పనుల కొరకు సుమారు 40 పారిశుద్ధ కార్మికులను పంపి స్మశాన వాటికన్ శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ కరుణ,అంబేద్కర్ సేవా సమాజం ప్రెసిడెంట్ దగ్గుమళ్ళీ కిరణ్ కుమార్,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ,ఐయినంపూడి షాలెంరాజు,కూచిపూడి ర%ఖ%న్నీ,దగ్గుమళ్ళీ రాణి,కూచిపూడి శ్యాంసుందర్,సంగీత వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ రద్దుకు పోరాడాలి

పత్తికొండ-నవభూమి :బీజేపీ ప్రభుత్వం ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణ తీసుకువచ్చిందని, బిల్లు రద్దుకై పోరుకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. సోమవారం షాధీఖానాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అధికార మదంతో బీజేపీ ఆఘమేఘాల మీద పార్లమెంటులో వక్ఫ్‌బోర్డు బిల్లును పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదముద్ర వేయించడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై వామపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు, ముస్లిం సంఘాలు ఆందోళనలు పట్టించు కోవడం లేదని, రద్దు చేసే వరకు పోరాటాలు ఆగవని హెచ్చరించారు. సీపీఐ, సీపీఎం నాయకులు ఇబ్రహీం, నబీరసూల్, వెంకటేశ్వరరెడ్డి, రామాంజనేయులు, జామియామసీదు కమిటీ సభ్యులు హుశేన్, బషీర్ బాషా, కొత్తపేట సభ్యులు హెూసూరు బాషా, నూర్‌బాషా, గుండుబాషా, ఆల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు వేతనాలు పెంచాలి

**అర

బహుజనులు స్వేచ్ఛగా బతకాలి

అరసవల్లి-నవభూమి : 'స్వేచ్ఛ, ధైర్యంతో బహుజనులు బతకాలి. అంబేద్కర్ ఆశయాల సాధనకు అదే మార్గమ'ని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జంక్షన్‌లో తొమ్మిదిన్నర అడుగుల అంబేద్కర్ కాంస్యవిగ్రహాన్ని కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆవిష్కరించారు. గజమాల, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల రోడ్డులోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. 'అంబేద్కర్ జీవితాశయాలను అనుసరించి ప్రజలు నిజమైన నివాళులర్పించాలి. అంబేద్కర్ ఒక మతానికో, కులానికో చెందిన వ్యక్తి కాదు. ఆయన ఒక సంఘ సంస్కర్త. రాజ్యాంగ కర్త. ఆయన రచించిన రాజ్యాంగం ఒక భగవద్గీత, బైబిలు, ఖురాను వలే ఎంతో పవిత్రంగా విలసిల్లుతోంది. సమాజంలో అసమానతలు తొలగించేలా.. విద్య మాత్రమే జీవితాలను మార్చగలదని నమ్మి, ఉన్నత చదువులు అభ్యసించి, దేశ రాజ్యాంగాన్ని రచించి, నేటికీ పూజలందుకునే గొప్పస్థాయికి ఎదిగిన మహానుభావుడు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా టీడీపీ పనిచేస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. గత వైసీపీ పాలనలో ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టిన దౌర్భాగ్యపు పరిస్థితి సృష్టించారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

ఓర్వకల్లు,నవభూమి : అంబేద్కర్ జయంతి సందర్భం గా ఓర్వకల్లు ఎస్సీ బాలికల వసతి గృహంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సోమవారం అనంతరం సచి వాలయం సమీపాన నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టిని ప్రారంభించారు. అలాగే బస్టాండు సమీపంలో దళిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ సుబ్బరాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్, వార్డెన్లు ప్రమీలారాణి, సుంకన్న, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఉపాధ్యక్షులు మోహన రెడ్డి, నాయకులు రాంభూపాల్ రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, ఏసేపు పాల్గొన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాదిగ కార్పొరేషన డైరెక్టర్ ధరూర్ జేమ్స్ ఆ?ధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి కుడా చైర్మన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ యువనేత కేఈ సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయీ బ్రహ్మణ కార్పొరేషన డైరెక్టర్ పాలక వీటి విజయ కుమార్, పేరపోగు రాజు, సత్రం రామక్రిష్ణ, హనుమంతరావుచౌదరి, వేంపెంట రాంబాబు నివాళి అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జీలాని, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, ఓబీసీ జిల్లా చైర్మన డీవీ సాంబశివుడు, ప్రమీల, షేక్ ఖాజా హుస్సేన, రాజేం ద్రప్రసాద్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాయలసీమ యూనివర్సిటీలోని పాత లైబ్రరీ భవనం వద్ద ఉపకులపతి వెంకట బసవరావు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. వర్సిటీ ముఖ ద్వారం ఎదుట 10 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడుతో కలిసి భూమిపూజ చేశారు. క్లస్టర్ వరిసటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, డీనలు పాల్గొన్నారు.కర్నూలు మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కర్నూలు మార్కెట్ కమిటీ సెలక్షన గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ, సెక్రటరీలు కేశవరెడ్డి, నాగేష్, శివన్న, సెక్యూరిటీ గార్డుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కిరణ్, మద్దిలేటి పాల్గొన్నారు.నగరంలోని క్లస్టర్ యూనివర్సిటీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేసన కన్వీనర్ రాఘవేంద్ర, భీమ్ ఆర్మీ కన్వీనర్ విజయభాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీహెచపీ - సామాజిక సమరసత విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. వీహెచపీ జిల్లా అధ్యక్షుడు టీసీ మద్దిలేటి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎల్ అమరసింహారెడ్డి, గోవిందరాజులు పాల్గొన్నారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అడిషినల్ ఎస్పీలు హుశేనపీరా, కృష్ణమోహనలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐలు జావేద్, సోమశేఖర్ నాయక్, నారా యణ, ఆర్ఎస్ఐలు, ఏఆర్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.రాజ్‌విహార్ సమీపంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ విగ్రహానికి డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, రత్నం ఏసేపు, లక్ష్మీనారాయణ నివాళి అర్పించారు. బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో

అంబ్కేదర్ జయంతి వేడుకలు ఆర్ఐవో గురువయ్య శెట్టి, ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామీణ సేవ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పుష్పకుమార్, నైస్ కంప్యూటర్ ప్రతినిధి రాయపాటి శ్రీనివాస్‌రావు, మీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బెన్నమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.జిల్లా పరిషత మినీ సమావేశ భవనంలో సీఈఓ జి.నాసరరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారులు మురళీ మోహ నరెడ్డి, జితేంద్ర, బసవశేఖర్, నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. కార్పొరేషన కార్యాలయంలో కమిషనర్ రవీంద్రబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేనేజర్ చిన్నరా ముడు, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, ఆర్ఓ జునైద్ పాల్గొన్నారు.కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడు పరిధిలోని విజ్ఞాన పీఠం అరక్షిత బాలుర పాఠశాలలో విజ్ఞాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన సేవ సమితి ప్రతినిధులు రామిరెడ్డి, రమణారెడ్డి, మద్దిలేటి, వి. సుంకన్న, రమణయ్య, రణధీర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని ఏపీ గవర్నమెంటు డాక్టర్ల అసోసియేషన అధ్యక్షుడు ఫోరెన్సిక్ మెడిసిన డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ అన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీలో ఏపీజీడీఏ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్లు నాగేశ్వరరావు, రామశివనాయక్, శ్రీరాములు, సాయిసుధీర్ పాల్గొన్నారు.కోడుమూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి హాజరయ్యారు. కొత్త బస్టాండ్ సమీపం లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడేసా, గౌడ్, గోపాల్ నాయుడు, బలరాం పాల్గొన్నారు. అలాగే వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, నాయకులు రమేష్ నాయుడు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ భాగ్యరత్న పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆంధ్రయ పాల్గొన్నారు. అలాగే పాలకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకుడు చంద్రమౌలి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, యూసుప్, షేక్షావలి, సుంకన్న పాల్గొన్నారు.గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో అంబే ద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మండల టీడీపీ అ?ధ్యక్షుడు జె సురేష్ పూలమాలలు వేసి నివా ళులర్పించారు. సభ్యులు ఆంజనేయులు, సురేష్, సురేంద్ర, దిలీప్, అనిల్, సుధీర్ పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు

బాపట్ల -నవభూమి : కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న కొండపాటూరు పోలేరమ్మ దేవస్థానంలో కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ దేవస్థానంకు చేరుకోవడంతో పూర్ణకుంభంతో ఆలయ ధర్మకర్తలు అధికారులు స్వాగతం పలికారు.కొండపాటూరు పోలేరమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి జరుగుతున్న మల్లెల పూజలో భాగంగా విచ్చేసిన వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదం అన్నం సతీష్‌ప్రభాకర్ అందజేశారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణపై అవగాహన

బాపట్ల - నవభూమి : అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా రెండవ రోజు బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్,బస్సు స్టేషన్,రైల్వే స్టేషన్,సినిమా థియేటర్‌లలో కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదములు జరుగుటకు గల కారణములు నివారణ పద్ధతులు అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వరరావు తెలిపారు.ప్రమాదం జరిగినప్పుడు తెసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి వాటర్ డెమో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రిఫరెంషియల్ కేటగిరి ప్రకారం బదిలీలు చేయాలి

బాపట్ల - నవభూమి : రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులు సైనికుల సతీమణులకు ఉద్యోగ బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద హెూమ్ స్టేషన్‌కు దగ్గరగా బదిలీలు చేపట్టాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రిఫరెంషియల్ కేటగిరి ప్రకారం తీసుకోకుండా సాదారణ బదిలీలుగా మాజీ సైనికులను సైనికుల భార్యలను పరిగణిస్తే,బోర్డర్లలో విధులు నిర్వహిస్తున్న సైనికుడు దూరంగా ఉండటం ఇంటికి దగ్గరగా ఉండవలసిన సైనికుని భార్య కూడా దూరంగా బదిలీ అవ్వటం వలన సైనికుల కుటుంబాలలో అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో ఆలోచించి ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు బదిలీల విషయంలో ప్రిఫరెంషియల్ కేటగిరి కింద మాత్రమే బదిలీలు చేయాలని కోరారు. గతంలో మాజీ సైనికుల నుంచి ఉపాధ్యాయులుగా రీ ఎంప్లాయ్ అయిన యూనియన్ సభ్యులు వైజాగ్ నావికా మాజీ సైనికులు విద్యాశాఖ మంత్రికి ఈ విషయంపై ఇచ్చిన అర్జీలను సానుకూలంగా తీసుకొని ఉపాధ్యాయుల బదిలీల విషయంలో మాజీ సైనికులకు సైనికుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు.

సోలార్ సిస్టంపై డ్వాక్రా సంఘాలకు అవగాహన సదస్సు

బాపట్ల - నవభూమి : గృహ సముదాయాలకు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అవసరాలు అందించు అంశమై డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమాని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో ధ్రువ సోలార్ పవర్ వారు ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా 25 సంవత్సరాల సోలార్ లైఫ్‌తో నెలకు 360 సోలార్ యూనిట్లను ఉత్పత్తి చేయడం ద్వారా కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చని ధ్రువ సోలార్ పవర్ ప్రతినిధులు మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు.రూ.20000 బ్యాంకులో డిపాజిట్ చేస్తే సోలార్ సిస్టం ఇన్స్టాల్ చేస్తారని తదుపరి బ్యాంకు ద్వారా లోన్ రూ.1,80,000 మంజూరు చేస్తారన్నారు.45రోజులు తరవాత,రూ.78000 సబ్సిడీ వస్తుందని ఈ పెట్టుబడి మొత్తాన్ని నెలసరి ఈఎంఐ వాయిదాల పద్ధతిలో చెల్లింపు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమములో మెప్మా సీయంయం నర్రా సుబ్రహ్మణ్యం,మెప్మా సిబ్బంది,స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ

అమరావతి-నవభూమి : ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం అయింది. దాదాపు 24 అజెండా అంశాలతో మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ జరుగుతోంది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి తుదినిర్ణయం తీసుకోనుంది.అలాగే మంత్రి వర్గం సీఆర్డిఏ 46 ఆథారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపనుంది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు ఆమోదం తెలిపనుంది. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ ం జీ ం 3 ం వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు ం పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ (%ూూూ%) ఇచ్చేందుకు ఆమోదం తెలపనుంది. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ ం జీ ం 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు... ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు మంత్రి వర్గం ఆమోదించనుంది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్పెపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదిస్తుంది. రూ. 30, 667 కోట్ల పెట్టుబలతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపీబీలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు , చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. విశాఖ ఐటీ హిల్స్‌లో టీసీఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు అంగీకారం తెలపనుంది. టీసీఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనుంది. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌లకు ఆమోదం తెలపనుంది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం... నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది.

ఏపీలో వరుసగా మూడు రోజులు వానలు..

అమరావతి-నవభూమి : తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో మార్పులు వెనువెంటనే చోటు చేసుకుంటున్నాయి. అప్పుడే ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. ఉన్నట్టుండి వర్షాలు పడుతున్నాయి. దీంతో వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడు తాజాగా వర్షాలపై అమరావతి వాతావరణ కేంద్రం లేటెస్ట్ అప్డేట్ ఇచ్చేసింది. వచ్చే మూడు రోజుల పాటు ఏపీలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలుపడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించారు. కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడనుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని అమరావతి వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఇది ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాలలో ఉన్న అపరిత ఆవర్తనం నుంచి దక్షిణ తీర ప్రాంతం ఒడిశా వరకు ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. అలాగే నిన్నటి నుంచి కోస్తా ఆంధ్ర మధ్య ప్రాంతాలు, యానం, పరిసన ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీన పడింది.

ఐక్యతతోనే బడుగులకు గుర్తింపు

అరసవల్లి-నవభూమి : ఐకమత్యంతో ఉంటేనే బడుగులకు గౌరవం, గుర్తింపు సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వెంగళరావు అన్నారు. నగరంలోని స్థానిక ఓ ప్రైవేట్ కాంప్లెక్స్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మతాలకు, అతీతంగా బీసీలందరూ ఏకమైతేనే సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. అందరూ ఏకతాటిపైకి రావాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా టెక్కలికి చెందిన గురునాథ్ యాదవ్, బీసీ సెల్ న్యాయవాదుల విభాగం అధ్యక్షుడిగా ఆగూరు ఉమామహేశ్వరరావు, సంఘం ఎచ్చెర్ల నియోజకవర్గం అధ్యక్షుడిగా ముద్దాడ రాజశేఖర్ యాదవ్ నియమితులయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కిల్లాన శ్రీనివాసరావు, కన్వీనర్ ఎ.నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు బేగ్, ప్రతినిధులు కృష్ణ, నర్తు నరేంద్ర, బుడుమూరు రాజేష్, గురునాథ్ యాదవ్, కిల్లాన మాధవరావు, పసగాడ రామకృష్ణ, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని సచివాలయ భవన నిర్మాణాలు



మెళియాపుట్టి-నవభూమి : ప్రజల ముంగిటకే పాలన అంటూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. గ్రామాల్లో సచివాలయ భవనాలతో పాటు అన్నదాతల కోసం రైతు భరోసా కేంద్రాలు (ఇప్పుడు రైతు సేవా కేంద్రాలుగా మారాయి), ప్రజలకు వైద్యం అందించేందుకు వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు, నిరుద్యోగుల కోసం డిజిటల్ లైబ్రరీలు, పాడి రైతుల కోసం బల్క్‌మిల్క్ కేంద్రాలు నిర్మిస్తామని గొప్పలు చెప్పింది. వీటి కోసం స్థలాలు కేటాయించి పనులు ప్రారంభించింది. అయితే, ఐదేళ్ల పాలనలో కొన్ని భవన నిర్మాణాలే పూర్తయ్యాయి. మిగతా భవనాలు పునాదుల స్థాయిని దాటలేదు. మొదట్లో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు మంజూరు చేయడంతో చాలాచోట్ల నిర్మాణాలు పూర్తయి భవనాలు అందుబాటులోకి వచ్చాయి. తరువాత రానురానూ బిల్లుల చెల్లింపులో జగన్ సర్కారు నిర్లక్ష్యం చేయడంతో మిగతాచోట్ల పనులన్నీ అర్ధాంతరంగా ఆగిపోయాయి. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లూ కేంద్రం నుంచి వచ్చిన ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులను సచివాలయాలు, రైతుసేవా, బల్క్‌మిల్క్ కేంద్రాల నిర్మాణాలకు మాత్రమే వినియోగించింది. కానీ, పనులు మాత్రం పూర్తి చేయలేదు.జిల్లాలో పరిస్థితి..జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో 833 సచివాలయ భవనాల పనులు ప్రారంభించారు. ఒక్కో భవనానికి రూ.40 లక్షల చొప్పున రూ.309.63 కోట్ల అంచనాతో నిధులు మంజూరు చేశారు. ఇప్పటివరకు 488 భవనాలు పూర్తి కాగా, 345 భవనాలు వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. వీటికి రూ.144.83 కోట్లు ఖర్చు చేసినట్లు గత ప్రభుత్వం లెక్కలు చూపించింది.

22-ఏ జాబితా నుంచి తొలగించండి

సోంపేట-నవభూమి : సోంపేట పట్టణ పరిధిలోని తమ ఇళ్ల స్థలాలు 22ఏ జాబితాలో నమోదు చేయబడ్డాయని వాటిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన పలువురు ప్రజలు అధికారులను కోరారు. స్థానిక మహదేవిపేట వీధిలో పంచాయతీ ఈవో ఎం.శాంతకుమారి ఆధ్వర్యంలో గ్రామసభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవిపేట, సూర్యవాసవీధి, జలంత్ర జాలారివీధితో పాటు పంచాయతీ పరిధిలో ఉన్న తమ ఇళ్ల స్థలాలు 22ఏ జాబితాలో చేర్చడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అలాగే పంచాయతీలో అపరిస్కృతంగా ఉన్న కాలువల నిర్మాణం, రోడ్లు, తాగునీటి కుళాయిలు తదితర సమస్యలను పరిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశానికి సచివాలయ సిబ్బంది తప్ప ఇతర శాఖల అధికారులు పాల్గొనకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వెంకటరమణ, మాజీ ఎరిపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, బీన ఆనంద్, కొంచాడ నెహ్రూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్లతో అవస్థలు!

ఉయ్యూరు-నవభూమి : గండిగుంట గ్రామ పంచాయతీ పరి?ధిలో విజయ వాడ- మచిలీపట్నం జాతీయ రహదారికి ఇరువైపు లా సర్వీసు రోడ్ల నిర్మాణం ఏళ్ల తరబడి పూర్తికాక అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రమాదాలు జరిగి పరిసర గ్రామాల ప్రజలు గాయాలపాలవుత